

# కాంట్రాక్టు బతుకులు

**రావు కృష్ణారావు**

కథ

కన్నబాబుకి జై!

కన్నబాబు వర్ధిల్లాలి!

కన్నబాబు... అనే నినాదాలు వాకిట్లోంచి వినిపిస్తుండగా మండువాలో కొచ్చారు ఎమ్మెల్యే కన్నబాబు. అక్కడో పదిమంది దాకా ఉన్నారు. నలుగురి చేతుల్లో దండలున్నాయి.

ఎమ్మెల్యే చిరునవ్వులు చిందిస్తూ "ఇప్పుడివన్నీ ఎందుకయ్యా... రేపెలా గూ అభినందన సభ పెట్టారు కదా!" అంటూనే మెడ వంచాడు. దండలు వేశాక అందర్నీ చిరునవ్వుతో పలకరించి కుర్చీలో కూర్చున్నారు.

అందరూతలో కుర్చీలో కూర్చున్నారు. వాకిట్లోంచి ఇంకా నినాదాలు వినిపిస్తున్నాయి. "నాగూ! బయట ఉన్నవాళ్ళందరికీ కాఫీ, టిఫిన్లు ఇచ్చారా? నినాదాలు ఆపి కూర్చోమను. నేను వీళ్ళతో మాట్లాడి పది నిముషాల్లో వస్తానని చెప్పు" అన్నారు ఎమ్మెల్యే. ఒకతను బయటకు వెళ్ళాడు. మరు నిముషం నినాదాలు ఆగాయి.

"ఏవయ్యా! కుమారూ! మీ నాన్నెలాగు న్నాడు? ఆపరేషనెపుడు చేస్తారు?" అడిగారు ఎమ్మెల్యే.

"ఆ విషయం తమతో మాట్లాడదామని వచ్చానండి. ఆపరేషను ఏదో పాకేజీకింద చేస్తారటండి. మొత్తం తొంభై వేలు కట్టమన్నారండి. మందులూ, రూము రెంటూ అన్నీ కలిపటండి. మీరోమాట చెబితే ఏమైనా తగ్గిస్తారేమోనని..." నసిగాడతను.

"చెప్తొచ్చు. చెబితే నాలుగు వేలో, అయిదు వేలో తగ్గిస్తారు. కానీ అది మంచిది కాదు. పాకేజీ ప్రకారం ఆరో రోజున డిశ్చార్జి చేస్తారు. మనకు కన్సెషనిస్తే అంతా బాగానే ఉందంటూ ఒక రోజు ముందే డిశ్చార్జి చేసేసి మర్నాడు చెకప్‌కి రమ్మంటారు. అది చాలా యాతన. అదీగాక చవక రకం మందులు వాడేస్తారు...డబ్బు ఇబ్బందిగా ఉందా? నేను సర్దుతాలే! ఎంత కావాలి?" అడిగారు ఎమ్మెల్యే.

"అబ్బే అదేం లేదండీ! అవసరం లేదు. ఈ లోతుపాతులు తెలియక అడిగానంతే"

"మంచిది వెళ్ళిరా! ఆపరేషనవగానే ఫోను చెయ్యి. ఏదవసరమైనా అడుగు. మొహమాట పడకు. వెళ్ళిరా!"

"ఏవయ్యా! మూర్తీ ఎలాగున్నావు? ఉద్యోగం బాగుందా?" మరొకతన్నుద్దేశించి అడిగారు ఎమ్మెల్యే.

"మార్చి నెలతో కాంట్రాక్టు పూర్తయ్యిందండి. ఇపుడేమో కాంట్రాక్టు రెన్యువల్ చెయ్యవంటున్నారండి. కొత్తవాళ్ళకిస్తారట" దిగాలు మొహంతో చెప్పాడా యువకుడు.

"అదేం! ఏమయినా గొడవ పడ్డావా?"

"అబ్బే అలాంటిదేం లేద్సార్! ప్రతి సంవత్సరం కాంట్రాక్టు లెక్చరర్లను మార్చేయాలని కాలేజీ కమిటీ నిర్ణయించిందటండి. మేం పాఠాలు చెప్పడం అలవాటు చేసుకోడానికి అయిదారునెల్లు పట్టింది. కాస్త దారిలో పడుతుండగానే పది నెల్ల కాంట్రాక్టు అయిపోయింది... ఇదెక్కడి న్యాయమని అడిగితే 'యూనివర్సిటీ కూడా అలానే చేస్తోంది' అంటున్నారు సార్!"

"నేను ఆనక కరస్పాండెంట్‌తో మాట్లాడతాను. యూనివర్సిటీ పాలసీ అయితే మనవేం చెయ్యలేం. ఇంకెక్కడైనా పోస్టులున్నాయేమో కనుక్కుని రేపురా! మన ప్రయత్నం మనం చేద్దాం!"

"ఏరా చిట్టబ్బాయ్! పెళ్ళి ఏర్పాట్లెందాక వచ్చాయ్! ఇంతకీ ఎక్కడ చేస్తున్నావ్?"

"టవున్లో కళ్యాణ మండపంలో చేసేద్దామని" నసిగాడు చిట్టబ్బాయ్!

"అదేంట్రా మనూళ్లో చెయ్యకుండా! ఇక్కడయితే నలుగురూ పూనుకొని చేస్తారు కదా!"

"పూర్వం రోజులుకాదు. పిలిస్తే వచ్చి భోంచేసి చెయ్యి తుడుచుకుంటూ వెళ్ళిపోతున్నారు. మూర్తం టైముకెవరూ ఉండటం లేదు" అయినా మా పాతిల్లు పడిపోయింది. కొత్తింట్లో పెళ్ళి చేసేంత చోటు లేదు".

"అదేంట్రా బావా! అలా అంటావు. నా ఇంట్లో చేద్దుం గదా!"

"నువ్విపుడు ఎమ్మెల్యేవి. నువు చనువిచ్చినా నేను చంక నెక్కకూడదు కదా?"

"సరేలే! ఒరేయ్ నాగూ... రమేషూ మనోళ్ళందరూ బావకి ఏం కావలిసినా చూడండి. సుబ్బయ్యా...కొబ్బరికాయలో రెండొందలు తీయించి వలిపించి బావకు పంపు".

"అవన్నీ అవసరం లేదు బావా? భోజనాలు, లైటింగు, డెకరేషన్ అన్నీ కాంట్రాక్టే! ఇబ్బందేవీ లేదు"

భోజనాలు, వద్దన కాంట్రాక్టు కివ్వడమంత బుద్ధి తక్కువ పని మరోటి లేదు. రంగు రంగుల యూనిఫారం వేసుకొని రైస్, కర్రీ, కర్డ్ అంటూ హడావుడి చేసి గులిటెడ్డంత చెంచాతో విదిలిస్తారు. అదేవి కూరో కూడా తెలిసి చావదు. అవసరమున్నా లేకపోయినా ప్రతి దాంట్లో నాలుగు జీడిపలుకులు, డబ్బాలకొద్దీ నూనె గుమ్మరించేయడం. తిన్నకాడి నుంచీ వికారం. డబ్బు దండగ తినేవాడికి సుఖముండదు" తీవ్ర స్వరం తో కోపంగా అన్నాడో ముసిలాయన.

చిట్టబ్బాయి మొహం చిన్నబోయింది. అది గమనించిన ఎమ్మెల్యే "కోపగించకు సూరయ్య మావా...రోజులు మారిపోయాయి. నీ రోజుల్లో జరిగినట్లలా జరుగుతాయి?" అన్నాడు.

"ఎందుకు జరగవు? పూర్వం మనూళ్ళో ఎన్ని పెళ్ళిళ్ళు జరగలేదు? అడిగితే కోవటోళ్ళు సున్నుండలు, బొబ్బట్లూ చేసివ్వరా? గుళ్లో ఆచారిగారు చక్రపొంగలి చేసివ్వరా? మన సుబ్బయ్య కొబ్బరి పచ్చడి చేస్తే అమృతంలాగుండదూ? సీతమ్మ పెద్దదయిపోయింది. అయినా దగ్గరుండి పెసరట్లు వేయించిందంటే ఎన్ని లక్షలు ఖర్చు చేసినా అలాంటి ఫలారం పెట్టగలరా? అంతెందుకు ఇందాక ఇక్కడ ఉప్మా పెట్టారు. మళ్ళీ అడిగి పెట్టించుకు తిన్నాను. అది మన సుబ్బయ్యే చేసుంటాడు. ఎంత బాగుందో! ఏవ్రా... అందరూ తిన్నారు కదా! మాట్లాడరేం?" అని గద్దించాడు సూరయ్య.

"అవునవును... ఉప్మా చాలా బాగుంది" అన్నారందరూ.

ఎమ్మెల్యే కన్నబాబు పెద్దగా నవ్వేసి "మావా ఇంత వయసొచ్చినా తిని అరాయించుకుంటున్నావంటే చాలా అదృష్టవంతుడివి. మాకా అదృష్టం లేదు...సుబ్బయ్యా...ఇవాళ్టి నుండి సూరయ్య మావ ఇక్కడే భోంచేస్తాడు. తనక్కావలసినవన్నీ వండిపెట్టు" అన్నాడు.

'నువు కూడా అలా మాటాడతావేంట్రా కన్నా...నా బాధ నాకోసం గాదు. నాక్కావలసినవి వండించుకోగలను, వండుకోగలను. పెట్టే వాడికి ఖర్చు తప్పడం లేదుగాని తినేవాడికి తృప్తి ఉండటం లేదనే నా బాధ. అంతా మొక్కుబడి వ్యవహారంలా తయారయిపోయింది. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు పెద్దలు. పూజకి, విందుకి కూడా 'సమారాధన' అనే ఒకే మాట వాడారు. మన సాంప్రదాయంలో తద్దినానికిక్కూడా తిండే ప్రధానం. తిండిని గౌరవించలేనివాడు ఇంక దేన్నీ గౌరవించలేడు".

"నువ్వు చెప్పిందంతా నిజమే మావా! అయితే ఈ రోజుల్లో కూడా వాళ్ళవన్నీ చేసిస్తారంటావా? పాత రోజులంటే వేరు!"

"ఎందుకు చెయ్యర్రా? దినుసులన్నీ ఇచ్చేస్తాం. తప్పకుండా చేస్తారు. మనకే బెదురు. ఈవేళ సాయమడిగితే రేపు మనం మళ్ళీ సాయం చెయ్యాలేమోనని భయం! ఎవడికాడు గిరి గీసుకుని బతికేస్తున్నాడు. మరొకడి పొడగిట్టడం లేదు. పూర్వం బంతి భోజనాల్లో సరసాలాడుకుంటూ ఒకర్నొకరు ఉసిగొల్పుకుంటూ పీకల్దాకా తినే వాళ్ళం! తిండి పుష్టి గలవాళ్ళందరినీ ఒక బంతిలో కూర్చోబెట్టేవారు. ఎదుటి బంతులు రెండు లేచేదాకా వీళ్ళు లేచేవారు కాదు. ఎంత సరదాగుండేది? ఇపుడు ఎవరికీ దేనిమీదా మనసు లేదు. ఎంతసేపూ డబ్బూ, హంగూ, ఆర్భాటం తప్ప. పూర్వం రాయిచెట్టు దగ్గరెంత మంది కూర్చొనేవాళ్ళు. ఇపుడు చూడు ఏభైలోపు వాడెవడైనా కనిపిస్తాడేమో! ఏంటోరా... మనుషులు కలిసే మసులుతున్నా మనసుల మధ్య ఎడం బాగా పెరిగిపోయింది... ఒరేయ్ చిట్టీ నిన్నేదో అంటున్నాననుకోకు. నా బాధ చెప్పానంటే!" అని నిట్టూర్చాడు సూరయ్య.

"నిజమే మావా! సిటీలో మనుషులు ముద్ది తిప్పుకోడానిగ్గూడా చోటు లేనంత దగ్గరగా ఉంటారు. కానీ ఎవడికీ ఇంకొడితో సంబంధ ముండదు. మన పల్లెలు కూడా అలాగే తయారవుతున్నాయన్నమాట" అని ఒక నిముషమాగి చిట్టబ్బాయ్‌కేసి తిరిగి "పోనీ బావా శోభనం మనింట్లో ఏర్పాటు చేద్దాం. మేడ మీద గది బాగు చేయించి ఏసీ చేయించానీ మధ్య. ఊరోళ్ళందరినీ పిలిచి భోజనాలెడదాం! మన సూరయ్య మావే దగ్గరుండి వండిస్తాడు. ఏవంటావ్?" అన్నాడు ఎమ్మెల్యే.

"లేదు బావా! హైద్రాబాద్ ఫిల్మ్‌సిటీలో హనీమూన్ పాకేజీ బుక్ చేయాలని మగపెళ్లివారి డిమాండ్. దాంతో అదే బుక్ చేయాల్సి వచ్చింది" చెప్పాడు చిట్టబ్బాయి. కుర్చీలో అసహనంగా కదలసాగాడు సూరయ్య. అంతలో "బయట చాలా మందున్నారండీ..." గుర్తు చేశారెవరో!

> నువు కూడా అలా మాటాడతావేంట్రా కన్నా...నా బాధ నాకోసం గాదు. నాక్కావలసినవి వండించుకోగలను, వండుకోగలను. పెట్టే వాడికి ఖర్చు తప్పడం లేదుగాని తినేవాడికి తృప్తి ఉండటం లేదనే నా బాధ.

ఎమ్మెల్యేగారు లేచి గుమ్మంలోకొచ్చారు. పెద్ద ప్రహరీగోడ లోపల విశాలమైన ఖాళీ స్థలంలో షామియానాలేసి ఉన్నాయి. నాపరాళ్ళు పరిచిన నేలపై ప్లాస్టిక్ కుర్చీల్లో చాలామంది కూర్చునున్నారు. ఎమ్మెల్యేను చూడగానే అందరూ లేచి 'నమస్కారమండి...దండాలండి' అనసాగారు. ఎమ్మెల్యే ప్రతి నమస్కారం చేస్తూ మెట్లు దిగి నవ్వుతూ జనం వద్దకు వచ్చాడు. ముందు పొరుగూరి వాళ్ళను పలకరించాడు. కొంత మంది దండలేసారు. తమ తమ గ్రామాల్లో సన్మానాలు చేస్తామని అడగడానికొచ్చారు.

"మన ముఖ్యమంత్రిగారు సన్మానాలు, ఆర్భాటాలూ వద్దన్నారు. నేను మీ ఊరొస్తాను. అందరం ఒకచోట కూర్చుని మనకున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మాటాడుకుందాం...అంతే! అంతకుమించి ఎటువంటి ఆర్భాటం వద్దు...ఇదిగో అవధానీ! వీరందరితో మాట్లాడి డేట్స్ ఫిక్స్ చెయ్యి...ఉంటానండీ..." అంటూ తన గ్రామస్తుల వైపు కదిలాడు ఎమ్మెల్యే. అందర్నీ పరికించి చూసి అరుగుకి జారబడి నేలపై కూర్చున్న ముసలతని వైపు వెళ్ళాడు. ఎమ్మెల్యే తనవైపు రావడం గమనించి లేచి నుంచున్నాడా ముసలతను. అందరిలా చేతులు జోడించలేదు. ఆ ముసలతని చేయి పుచ్చుకుని ఆప్యాయంగా అడిగాడు ఎమ్మెల్యే "అదేంటి వీరన్నా! ఇక్కడే ఉండిపోయావు. ఇంట్లోకి రాలేకపోయావా? టిఫిను తిన్నావా? కాఫీ ఇచ్చారా?"

"ఆ...ఆ... అన్నీ అయ్యాయి. నువ్వు ఎమ్మెల్యే అయినందుకు మాకు శానా సంతోషంగా ఉంది కన్నబాబూ...ఇకనుంచి మా బాగోగులు నువ్వే సూడాలి" అన్నాడు వీరన్న.

"అలాగే ముందు ఇలా వచ్చి కూర్చో" అంటూ వీరన్ననో కుర్చీలో కూర్చోబెట్టి తనో కుర్చీలో కూర్చుని "అందరూ కూర్చోండి" అన్నాడు. చాలామంది కూర్చున్నారు. కొంతమంది మాత్రం దూరంగానే నిలబడిపోయారు.

"మీరూ కూర్చోండి" అన్నాడు ఎమ్మెల్యే "ఫరవాలేదు బాబూ" అంటూ చేతులు కట్టుకొని నిలబడిపోయారు.

"నా దగ్గరలా కుదరదు. అందరూ కూర్చోవలసిందే! రైతుల పక్కనే కూర్చోవడం మొహమాటమైతే కుర్చీలీ పక్కకి జరుపుకుని కూర్చోండి" అన్నాడు ఎమ్మెల్యే.


రైతులందరూ ఓ పక్కకి సర్దుకున్నారు. నిలబడ్డ వాళ్ళంతా జంకుతూనే కుర్చీల్లో కూర్చున్నారు.

"ఊ..చెప్పు! ఎలా వున్నావ్? నీ కొడుకు కోడలూ పోయారని ఆలస్యంగా తెలిసింది. చాలా బాధ పడ్డాను. వద్దామనుకున్నాను. వ్యాపారం గొడవల్లో కుదరలేదు. ఊళ్ళో కొచ్చి రెండ్నెల్లయినా ఎలక్షను హడావుడిలో క్షణం తీరకవ్వలేదు నిన్ను కలవడానికి".

"పదేళ్ళక్రితం నువు అయిద్రాబాదెళ్ళి పోయాక కూలిపన్లు చేసుకుంటూ బతికాను. ఈ మద్దెలన్నీ కాంటరాట్టు పనులయిపోయాయి. ఊడ్పులు దగ్గర్నుండి కుప్పనూర్పిళ్ళ దాకా అన్నీ గుత్తకిచ్చేత్తన్నారు. కుర్రాళ్ళంతా జట్టు గట్టి నాలాంటి ముసలోళ్ళని ఎవరూ తీసుకోవడం లేదు. చిన్న గుంటని నా మనవరాల్నీ తీసుకోవడం లేదు. మేం ఏం తిని బతకాల? అసలు మేం బతకక్కర్లేదా? అది తెల్చుకుందావనే నీ దగ్గిరికొచ్చాను" కాస్త ఆయాసపడుతూ కోపంగా చెప్పాడు వీరన్న.

ఎమ్మెల్యే నిర్ఘాంతపోయాడు. కాసేపటికి తేరుకుని "అసలీ కాంట్రాక్టు పద్ధతెవడు కనిపెట్టాడ్రా బాబూ! తనలో తను అనుకుంటున్నట్టు నీరసంగా అన్నాడు.

"కూలికి పెట్టుకుంటే తీరుబడిగా పది గంటల కొత్తున్నారండి. పన్నెండున్నరవరకూ పన్జేసి ఆపేత్తన్నారు. మళ్ళీ రెండు గంటలకు మొదలెట్టి నాలుగున్నరకు లేచిపోతున్నారు. అరిచి అరిచి మా నోళ్ళడిపోతున్నాయి గానీ పని జరగడం లేదు. అదే గుత్తకిచ్చేత్తే పగలూ,



రాత్రీ అనకుండ ఒక్కోడూ నలుగురు మనుషుల పన్జేసేత్తన్నారు. కూడా ఉండి సూ జేత్తన్నారో లేదో చూసుకుంటే సరిపోతాంది" చెప్పాడో కు. "అవును... అవును... అంతే మనం తీతో ఎక్కడ పడగలం..." అంటూ వంత పలికిరి మిగతా రైతులు.

"మునలీ ముతకను జట్టులో చేర్చుకోక పోతే ఆళ్ళెలా బతకయ్యా మరి!" కూలీల వైపు చూస్తూ అన్నాడు ఎమ్మెల్యే.

నడివయసుకు తిరుగుతున్న మనిషి లేచి నిలబడి "ఈడు మా య్యోనండీ! నాతోనే ఉండి కలో గంజో తమంటే యినిపించుకోడు. అనవసరంగా పంచాయితీ పెట్టాడు" అన్నాడు.

"ఛత్ మళ్ళీ అదే ష. కాలూ చెయ్యి ఆట్టం మానేసిన తర్వాత లాగా తప్పదు. ఇంకా ఓపికుండగానే కోడి మీద పడి నేనెందుకు బతకాలి? అయి ఇది నా ఒక్కడ్ది సమశా కాదు. నాలాంటోళ్ళు పేట్లో పాతిక మంది దాకా ఉన్నారు. ఆదరూ బతకఖ్ఖర్లేదా?" కోపంతో ముసలు ఖూ అడిగాడు వీరన్న.

"అవును! వీరన్న చెప్పింది మే. ఈళ్ళని జట్టులోకి తీసుకోడానికి మీకొచ్చిందేవిటి?" అడిగాడు ఎమ్మెల్యే.

"పోటీ ఎక్కువయిపోయింది గీచి గీసి బేరమాడుతున్నారు రైతులు. ఒప్పుకోకపోతే పొరుగూరోళ్ళకి ఇచ్చేతునె దిట్టంగా ఉన్నాళ్ళం గట్టిగా పన్జేత్తేగాని వండా కిట్టడంలేదు. రెండు పంటలూ రెణ్ణెల్లు గూడా పనులుండటం లేదు. అప్పుడు..." అంటూ నీళ్ళు నమిలాడు వీరన్నకమ్ముడి కొడుకు.

"ఈళ్ళతో సమంగా మేం పని కేం... నిజవే! ఆళ్ళు పండ తీసుకొని మూాత్రికే ఇమ్మను. అంతేగాని అసలు పన్లేక్కురు తీసఖ్ఖర్లేదు. బతకఖ్ఖర్లేదంటే ఎలా కుడ్డి? ఎనకటికైతే ఊర్లుల్లో పిల్ల ఎనక బిడ్డ, అక్కో అందుకుని ముసుం కలిపేసేది. కట్టెతలో ముసలోళ్ళకు కాస్త చిన్న మోపు కట్టి దిట్టమైె నోళ్ళు పెద్ద మోపెత్తుకునే వోళ్ళు. చివరాఖరికి పొలంలో దిగలేనోళ్ళని కూడా ముంతలు దెమ్మని పురమాయించి ఓ దారి చూపించేటోళ్ళు" అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు. అంతలో వీధిలో ముందు హారన్, తర్వాత కారాగిన శబ్దం వినిపించాయి. అందరూ మాటలాపి అటు చూస్తుండగా ఆధునికంగా ఉన్న యువకుడు లోపలికొచ్చాడు. ఆ యువకుడ్ని చూడగానే ఎమ్మెల్యే లేచి నిలబడి "అరె... ఇదేంట్రా మధూ మబ్బుల్లేని ఉరుములా ఇలా ఊడిపడ్డావు? ఇండియా ఎపుడొచ్చావు?" అనడిగాడు.

"నిన్నే వచ్చాను. ఎమ్మెల్యేని అభినందించడానికి వెంటనే బయలుదేరి వచ్చేశాను. కంగ్రాట్స్ మావయ్యా! చాల సంతోషంగా ఉంది" అన్నాడా యువకుడు. ముట్టుకుంటే మాసిపోయే లా ఉన్నాడతను. అందరి కళ్లూ అతన్నే

> ***"ఇండియా వచ్చేశాను మావయ్యా! ఇక్కడే ఏదైనా చేద్దామని. కాంట్రాక్ట్ ఫామింగ్ బావుంటుందేమో అనుకుంటున్నాను. మీ ఊళ్ళో ఏమైనా భూమి లీజుకిప్పిస్తావేంటి? మినిమమ్ వెయ్యెకరాలుండాలి" అన్నాడు మధు.***

ఆసక్తిగా గమనిస్తున్నాయి. అది గమనించిన ఎమ్మెల్యే-

"వీడు మా పింతల్లి కూతురు కొడుకు. అమెరికాలో ఉంటున్నాడు" అని చెప్పాడు.

"ఇండియా వచ్చేశాను మావయ్యా! ఇక్కడే ఏదైనా చేద్దామని. కాంట్రాక్ట్ ఫామింగ్ బావుంటుందేమో అనుకుంటున్నాను. మీ ఊళ్ళో ఏమైనా భూమి లీజుకిప్పిస్తావేంటి? మినిమమ్ వెయ్యెకరాలుండాలి" అన్నాడు మధు.

"దానికి గవర్నమెంటు పర్మిషనివ్వాలి గదా! అయినా ఇక్కడి రైతులంతా వ్యవసాయం గిట్టుబాటవడం లేదని గోలెడుతుంటే నువ్వు అమెరికా నుంచి వచ్చి వ్యవసాయం చేస్తాననంటావేంట్రా?" అడిగాడు ఎమ్మెల్యే.

రాజస్తాన్ గవర్నమెంటీ మధ్యనే కాంట్రాక్ట్ ఫామింగ్‌కి పర్మిషనిచ్చింది. మీ గవర్నమెంట్‌తో కూడా మాట్లాడతాం. అయినా మీరంతా ఉన్నారు కదా! ఇంక గిట్టుబాటంటావా? లార్జ్ స్కేల్ ఫామింగ్. ఆ ఇన్‌పుట్స్, ఆ టెక్నిక్స్ వేరే. మనకిక్కడ కాస్ట్ ఆఫ్ లేబర్ ఎక్కువ. లేబర్ అవుట్‌పుట్ తక్కువ. మేం అంతా మెషినరీ ఉపయోగిస్తాం. లేబర్ రోల్‌ని మినిమైజ్ చేస్తాం... అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు.

"సరేలే అవన్నీ తీరిగ్గా మాట్లాడదాం! లోపలికి పద. స్నానంచేసి భోజనం చేద్దువుగాని" అంటూ జనం కేసి చూసి "మనం మళ్లీ కలుద్దాం...! వీరన్నా నువు లోపలికి రా..." అంటూ మధుతోబాటు ఇంట్లోకెళ్ళాడు ఎమ్మెల్యే. జనం వీధి గుమ్మం దారిపట్టారు. వీరన్న మాత్రం ఆందోళన నిండిన మొహంతో అలాగే కూర్చుండిపోయాడు.

ఒక గంట తర్వాత వీరన్న ఇంకా అక్కడే కూర్చుండిపోయాడని తెలిసి బయటకు వచ్చిన ఎమ్మెల్యే "అదేంటి వీరన్నా... లోపలకు రాలేదేం? ఇక్కడే..." అంటూ వీరన్న మొహం చూసి ఆగిపోయాడు. ప్రపంచంలోని దిగులంతా వీరన్న మొహంలోనే ఉందనిపించింది.

"కన్నా... ఇయ్యాల మనసిప్పి నాలుగు ముక్కలు నీతో చెప్పుకోవాలనుంది" నేలకేసి చూస్తూనే అన్నాడు వీరన్న. నూతిలోంచి వొస్తున్నట్టున్నాయి వీరన్న మాటలు.

వీరన్న దగ్గరకు కుర్చీ జరుపుకుని కూర్చొని వీరన్న చేతిపై తన చేయివేసి "చెప్పు" అన్నాడు ఎమ్మెల్యే.

నేను నా చిన్నప్పుడే పెదబాబు దగ్గర చేరాను. నడిజామున కొంపకెళ్ళేవాడిని. కోడికూతకి ఇక్కడుండేవాడిని. ఈ ఇంట్లోనే పెరిగాను. ఈ ఇల్లు నాది కాదని నాకెపుడూ అనిపించలేదు. పెదబాబెనకే పొలం గట్టమ్మట నలభై ఎకరం చుట్టి వచ్చేవాడిని, ఆ పొలమంతా నాదే అనిపించేది. పెదబాబు నన్ను పెద్ద పాలేర్ని చేశాడు. పెళ్ళి చేశాడు. ఎవసాయం మొత్తం నా మాటమీదే సాగేది. నేనెపుడూ గింజ జీతం కూడా పెంచమనడగలేదు. ఇతర భూస్వాములు జీతాలు పెంచగానే పెదబాబు నాకూ పెంచేవాడు. నా కొడుకు నెపుడూ నేనెత్తుకోలేదు. నిన్ను మాత్రం ఈ చేతుల్లోనూ, ఈ భుజాల మీదా, యీపు మీదా పెంచాను" అని ఆగాడు వీరన్న.

"నేను మాత్రంకాదన్నానా? నీకేం కావాలో చెప్పు! నన్నేం చెయ్యమంటావో చెప్పు!" నెమ్మదిగా అనునయంగా అడిగాడు ఎమ్మెల్యే.

"నాకేవీ అఖ్ఖర్లేదు. పదేళ్ళుగా పేరుకుపోయిన నా గుండెల్లోని బరువును దించేసుకుంటున్నానంతే... నీకు కష్టవనిపించినా ఒకటి మాత్రం నిజం. నువు నన్నభిమానించావు గానీ నా మనసు తెలుసుకోలేదెపుడూ..."

"నేనేం చేశాను. నాకు తెలియకుండానే నిన్ను కష్టపెట్టానా? చెప్పు ఫరవాలేదు. నేనేమీ అనుకోను" ఆత్రంగా అడిగాడు ఎమ్మెల్యే.

కన్నబాబు కళ్ళల్లోకి సూటిగా, సాలోచనగా చూసి నెమ్మదిగా చెప్పసాగాడు వీరన్న.

"పెదబాబు పోంగానే యాపారం జేసుకుంటానంటూ మూటా ముల్లె సర్దుకుని అయిద్రాబాదు బైలెల్లావు. ఈ ఇంట్లోనే ఓ మూల నన్నుండమన్నావు. మీరంతా బిళ్లో బొళ్లో మని తిరిగిన లంకంత ఇంట్లో నేనొక్కడ్ని ఉండగలనా? బెంగెట్టేసుకుని సావనా? అదాలోసించావా? నేను ఈ ఇల్లే కైలాసం అనుకొని బతికాను. ఏనాడూ పేటలో కలవలేదు. చివరికి కెంటికీ సెడ్డాను..." చెప్పడం ఆపాడు వీరన్న.

కన్నబాబు తలొంచుకుని ఉండిపోయాడు. ఏమీ మాట్లాడలేదు.

"బూవంతా పదిమంది రైతులకు కవులి కిచ్చేశావు. నా మొఖాన నోట్లకట్టలు పడేశావు గాని, చిన్న మడిసెక్కిచ్చి దున్నుకోమన్నావా? సేనూ ఆల్లతోబాటే సిత్తు గట్టేటోడ్ని గదా! ఏభై ఏళ్ళు ఆ పొలమూ, ఈ ఇల్లూ ఈ రెండే లోకంగా బతికాను. తల్లి ఒడిలోంచి పిల్లాడ్ని లాగిపారేసినట్టు నన్ను దిక్కుమాలి నోడిని సేసి నువ్వెళ్ళిపోయావు. నేనెంత ఏడిసానో తెలుసా? నా జీవితంలో నేనెపుడూ అంతగా ఏడ్లేదు. చివరికి నా కొడుకూ, కోడలూ అర్ధాంతరంగా సచ్చిపోయినపుడు కూడా అంతగా ఏడ్లేదు" చెప్పడం ఆపాడు వీరన్న.

రెండు నిముషాలాగి వంచిన తల నెమ్మదిగా ఎత్తాడు కన్నబాబు. అతని కళ్ళల్లో నీళ్ళు జారి పడటానికి సిద్ధంగా సుడులు తిరుగుతున్నాయి.

"నిజమే... నేనిచ్చిన డబ్బు నువు తీసుకోన ప్పుడయినా నీకేం కావాలని అడిగుండా ల్సింది... అడిగినా నువ్వు చెప్పవు... నేనే ఆలోచించాల్సింది. చాలా తప్పు చేశాను. నన్ను క్షమించు. ఏదో డబ్బు యావలో పడి ఊరొదిలి పోయాను. కోట్లు సంపాదించాను. దాంతోబాటు శత్రువులూ... ఆ డబ్బు నిల బెట్టుకోవడానికి పుడీ రాజకీయాలూ... అన్నీ... కానీ... నీలాంటి మనిషినే మళ్ళీ సంపాదించుకోలేకపోయాను... జరిగిపోయినదాన్ని మార్చలేం. నువ్వెంత భూమి దున్నుకోగలవు? లేకపోతే మొత్తం మన భూమంతా స్వాధీనం చేసేసుకుందామా? నువ్వే వ్యవసాయం చేయిద్దువు గాని!"

"కన్నా...! ఇలాంటి కాంటరాట్టు ఎవసాయదారుల్ని మనూళ్ళోకి రానివ్వకు... నేలతల్లి నుండి ఏరుబడిపోయి నేను పద్ద బాధ మరే రైతూ పడగూడదు...అయిదేళ్ళూ పాలించే కాంటరాట్టు నీకిచ్చారు పెజలు. ఆళ్ళకన్నేయం సెయ్యకు. నీకు దయ గలిగితే నా మనవరాల్ని...నా మన..." వెక్కువచ్చింది. దాంతోబాటు వీరన్న నోటమ్మట రక్తం పొంగుకుంటూ వచ్చింది.

"ఒద్దు బాబూ వద్దు! మళ్ళీ నేనీ లంపటంలోకి దిగలేను. సెప్పుకుంటే బాద తగ్గుద్దని సెప్పాను అంతే! ఇదంతా నీగ్గాక మరెవరికైనా సెపితే నీమీద పితూరీలు సెప్పినట్టుంటాది. నేను నీకు సెప్పేదొకటే! నీ దివాణం లోంచి పేటలో పడ్డాక నాకు కొన్ని విషయాలు బోధపడ్డాయి. పేటలో సాలమందికి కాలూ సెయ్యీ తిన్నగానే ఉన్నా పన్లేదు. దేవుడిచ్చిన ఆయుస్సున్నా ఈ భూమ్మీద పట్టెడు నూకలు దొరకని మాయదారి కాలమొచ్చింది. నువ్వేమైనా మార్చగలవేమో సూడు" అన్నాడు వీరన్న.

కన్నబాబు ఏదో చెప్పబోతుండగా "ఏవిటీ! ఈ ముసలాయనతో గంటల తరబడి మాటాడేస్తున్నారు? రాజకీయాలా...? నాతో కాసేపైనా మాట్లాడరా? నాకు ఓటు లేదనా? భోజనం చేద్దాం రండి! ఆకలేస్తోంది" అంటూ నవ్వుతూ వచ్చిన మధు ఎమ్మెల్యే వాలకం చూసి కంగారుపడుతూ "అంకుల్ వాట్ హేపెండ్? ఎనీథింగ్ రాంగ్?" అనడిగాడు.

"ఏం లేదు. నువ్వెళ్ళు. నేనొస్తాను" సీరియస్‌గా చెప్పాడు ఎమ్మెల్యే. మారు మాటాడకుండా లోపలికెళ్ళిపోయాడు మధు.

"కన్నా...ఈ బాబుని చూస్తే నాకేవనిపిస్తుందో తెలుసా...? అచ్చు యములోర్ని చూసినట్టే ఉంది" అన్నాడు వీరన్న.

కన్నబాబు నిర్ఘాంతపోయాడు. మరుక్షణం తేరుకొని "అదేంటి వీరన్నా... అంత మాటన్నావు? వాడు నిజంగా మంచోడు" అన్నాడు.

"సరేలే! నేనెళతాను. నువ్వెళ్ళి బువ్వదిను" అంటూ లేచాడు వీరన్న.

"ఈ పూటకి నువ్వూ... ఓహ్ మనవరాలుంది కదా! ఒరేయ్ నాగూ... పెద్ద కారేజి నిండా ఇద్దరికి సరిపడా భోజనం సర్దించు. అన్ని రకాలూ పెట్టమను. అలాగే ఓ సంచిలో స్వీట్లు కూడా ఇయ్యి" అని గట్టిగా అరిచి చెప్పాడు.

"సరేలే ఇప్పించు. గుండె బరువు దిగిపోయింది. ఈవేళ కడుపారా తింటాను...ఇంతకీ ఆ బాబు ఊరికెపుడెలతాడు. ఎల్లేటపుడు నేనెదురొత్తాను. నీ చిన్నపుడు మొదటిసారి బళ్ళో కెల్లేటపుడు, పరీస్సలకీ, కాలేజీలో సేరేటపుడూ నన్నే ఎదురు రమ్మనే వాడు పెదబాబు గుర్తుందా?" అన్నాడు వీరన్న.

"ఆ . . . ఆ . . . గుర్తుంది. కాని వాడికి నువ్వెదురు రావడమేమిటి? ఏమిటో... చిత్రంగా మాటాడుతున్నావు. వాడు నాలుగ్గంటలకు బయలుదేరుతాడు" అన్నాడు కన్నబాబు.

సాయంత్రం వీధిలో కారెక్కుతున్న మధుకి వీడ్కోలు చెపుతున్నారు ఎమ్మెల్యే, అతని భార్య. ఏభై గజాల దూరంలో రోడ్డువార నిలబడున్నాడు వీరన్న. రోడ్డంతా ఖాళీగా ఉంది. "బై అంకుల్! బై ఆంటీ" అంటూ కారు తలుపు మూసాడు మధు. కారు బయలుదేరి నెమ్మదిగా స్పీడందుకుంటోంది. వీరన్న రోడ్డువారగా ఎదురు రాసాగాడు. కారు బాగా దగ్గరకొచ్చాక హఠాత్తుగా రోడ్డు కడ్డంగా పడిపోయాడు. జరిగిందేమిటో తెలిసేలోగానే రెండు చక్రాలూ వీరన్న పొట్ట మీంచి దాటేశాయి. ఇదంతా చూస్తున్న ఎమ్మెల్యే పెద్దగా కేకవేసి వీరన్న దగ్గరకు పరిగెట్టుకెళ్ళి రోడ్డుపై చతికిలపడి వీరన్న తలను ఒళ్ళోకి తీసుకొని ఏడుస్తూ "ఎందుకింత పనిచేశావు?" అనడిగాడు.

బాధతో మెలికలు తిరుగుతున్న వీరన్న నీరసంగా చిన్న నవ్వు నవ్వి మధుకేసి చూస్తూ "కన్నా...! ఇలాంటి కాంటరాట్టు ఎవసాయదారుల్ని మనూళ్ళోకి రానివ్వకు... నేలతల్లి నుండి ఏరుబడిపోయి నేను పద్ద బాధ మరే రైతూ పడగూడదు... అయిదేళ్ళూ పాలించే కాంట రాట్టు నీకిచ్చారు పెజలు. ఆళ్ళకన్నేయం సెయ్యకు. నీకు దయ గలిగితే నా మనవరాల్ని... నా మన..." వెక్కు వచ్చింది. దాంతోబాటు వీరన్న నోటమ్మట రక్తం పొంగుకుంటూ వచ్చింది.

## నిరాశావాది నిఘంటువు

* అసంతృప్తి: అన్నిరకాల అశాంతికి కారణం.
* ఆకలి: కడుపు చేసే ప్రమాద సూచిక.
* ఆనందం: 1. నిరాశకు సింహద్వారం. 2. గొప్ప సౌందర్య సాధనం.
* ఎందుకు: విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి దోహదం చేసిన పదం.
* ఒత్తిడి: మానసిక శ్వాసకు పరీక్ష
* కమిటీ: గంటలను వృధా చేస్తూ 'మినిట్స్'ను తయారుచేసేవారు.
* చర్చ: ఒకరు చేసిన తప్పులను వారిచేతనే ఒప్పించే ఒక పద్ధతి
* **జీవితం:** 1. మనం రాయాలనుకున్న కథకాక వేరొక కథను రాసే శై. 2. పిచ్చివాడు చెప్పే కథ. 3. తొలిసగం తల్లిదండ్రులవల్ల, మలిసగం సంతానం వల్ల నాశనమయ్యేది.
* **టోపీ:** తమ తల ఆకృతి తరులకు తెలియకూడదనుకున్నప్పు మనుషులు ఉపయోగించే వస్తువు.
* **త్యాగం:** తన అవసరా తెలిపే ఒక పద్ధతి
* **తృప్తి:** నీకు లేని వా గూర్చి నీ బాధను బయట పెట్టకపోవడం.
* **ధైర్యగుణం:** 1. సుతమైన పరిస్థితిలో ఉన్న ఒక వ్యక్తి స్వభావం. 2. వాస్తవాలను స్వీయం చేసే లక్షణం.
* **నగరంలో రోడ్డు:** ఎరెదురుగా ఉండే షాపుల మధ్యన కొద్దిపాటి స్థలం.
* **నిందారోపణ:** కొరి గురించి అబద్ధాలు చెప్ప లేదా కొందరి గురించి నిజాలు చెప్పటం.
* **పరిణామం:** పూర్ణ మానవుని తయారుచేయుటకి జరిగిన ఒక విఫల యత్నం
* **పిరికితనం:** యం కలిగే పరిస్థితిలో కాళ్ళతో ఆలోచటం.
* **పురాణాలు:** వరూ అంగీకరించేవే అయినా ఎ విశ్వసించని పాత కథ
* పెద్దమనిశంఘిక దోపిడీలోకూడా ఏవో నైసూత్రాలున్నట్లు దిగువ తరగతిలను మభ్యపెట్టడానికి ఉపకర్యక్తి.

– సేకరణ: పి.ప్రశాంతి